




epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com








సంపుటి : 17 సంచిక : 170 | 29-07-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల: రూ.1.00




## 'ఆపరేషన్ సిందూర్'పై

# లోక్‌సభలో చర్చ

- పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యం
- పార్లమెంటులో చర్చను ప్రారంభించి ప్రసంగించిన కేంద్రమంత్రి
- లోక్‌సభ పలుమార్లు వాయిదా పడటంతో 2 గంటలకు ప్రారంభమైన చర్చ

పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై పార్లమెంటులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం విదితమే.

వార్త 2లో



# రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు

- సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహారం అందలేదన్న హరీశ్ రావు
- బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు
- పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

వార్త 2లో

# హెచ్‌సీఏ అక్రమాల అంశం..

హైకోర్టులో సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ పిటిషన్

హెచ్‌సీఏ బాధ్యతలను బీసీసీఐకి అప్పగించాలని పిటిషన్‌లో పేర్కొన్న క్రికెట్ క్లబ్

**ఆర్థిక అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి**

**ఈ నెల 19న నిర్వహించిన వార్షిక సమావేశం చెల్లదని ప్రకటించాలని అభ్యర్థన**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో చోటు చేసుకున్న ఆర్థిక అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ పిటిషన్‌లో పలు అంశాలను సఫిల్‌గూడ క్రికెట్ క్లబ్ పేర్కొంది. హెచ్‌సీఏ బాధ్యతలను బీసీసీఐకి అప్పగించేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది. ఆర్థిక అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరింది. అలాగే ఈ నెల 19న నిర్వహించిన వార్షిక సమావేశం చెల్లదని ప్రకటించాలని అభ్యర్థించింది. హెచ్‌సీఏలో అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు రావడంతో విచారణ జరుగుతోంది. కీలక పదవుల్లో ఉన్న వారు అరెస్టు కావడంతో హెచ్‌సీఏ బాధ్యతలను విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నవీన్ రావుకు హైకోర్టు అప్పగించింది. ఈ మధ్యంతర ఉత్తర్వులు మూడు వారాల పాటు కొనసాగనున్నాయి.




# ఆ నిధులు పక్కదారి పట్టించారు..

## కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్

హైదరాబాద్:

గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో ఇవాళ(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు.ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క.



## పహల్గామ్ ఉగ్రవాదుల

# ఎన్‌కౌంటర్!



వివరాలు 2లో..

- జమ్మూలోని దాచిగామ్ లో ఎదురుకాల్పులు
- 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టిన బలగాలు..
- పహల్గామ్ ఉగ్రవాదులు ముగ్గురు హతం

జమ్మూకశ్మీర్ లోని దాచిగామ్ లో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. పహల్గామ్ లో దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కదలికలకు సం బంధించిన సమాచారంతో దాచిగామ్ లో భద్రతా బలగాలు సోదాలు చేపట్టగా ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు సమాచారం.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్

వార్త 2లో



## పాలన గాలికి..

# ప్రగతి కాటికి..

- ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం
- మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ నిర్ణయంపై కేటీఆర్ ఫైర్
- ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని విమర్శ
- నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని ఆగ్రహం

వివరాలు 2లో..

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని దుయ్యబట్టారు. నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు.

# 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో చర్చ

**పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యం**

**పార్లమెంటులో చర్చను ప్రారంభించి ప్రసంగించిన కేంద్రమంత్రి**

**లోక్‌సభ పలుమార్లు వాయిదా పడటంతో 2 గంటలకు ప్రారంభమైన చర్చ**

**అక్షరకలం ప్రతినిధి**

పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై పార్లమెంటులో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం విదితమే. ఆపరేషన్ సిందూర్‌పై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటులో చర్చను ప్రారంభించి ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను ఆయన వెల్లడిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ చర్చ ప్రారంభం కావాల్సి ఉండగా, బీహార్‌లో ఓటర్ల సమగ్ర సవరణ సర్వేపై విపక్షాలు ఆందోళన చేపట్టడంతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడింది. చివరకు మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభమైంది.

# రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు

**సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు**

**పరిహారం అందలేదన్న హరీశ్ రావు**

**బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని**

**అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు**

**పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు**

**ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి**

**అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్**

సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్‌ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

# పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్!

**జమ్మూలోని దాచిగామ్ లో ఎదురుకాల్పులు**

**'ఆపరేషన్ మహదేవ్' చేపట్టిన బలగాలు..**

**పహల్గామ్ ఉగ్రవాదులు ముగ్గురు హతం**

**అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్**

జమ్మూకశ్మీర్ లోని దాచిగామ్ లో ఎన్ కౌంటర్ కొనసాగుతోంది. పహల్గామ్ లో దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కదలికలకు సంబంధించిన సమాచారంతో దాచిగామ్ లో భద్రతా బలగాలు సోదాలు చేపట్టగా ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు సమాచారం. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరుపుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించే లక్ష్యంతో 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ లో భద్రతా బలగాలతో పాటు జమ్మూకశ్మీర్ పోలీసులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమా ర్చినట్లు సమాచారం. ఈ ముగ్గురు ఉగ్రవాదులూ పహల్గామ్ లో దాడికి పాల్పడిన వారేనని తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై భద్రతా బలగాల నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. ఓవైపు పార్లమెంట్ లో 'ఆపరేషన్ సిందూర్' పై చర్చ జరుగుతు ండగా జమ్మూకశ్మీర్ లో ఎన్ కౌంటర్ జరగడం, అదికూడా పహల్గామ్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంతో ఆపరేషన్ చేపట్టడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్

**హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్‌ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇవాళ (సోమవారం జులై 28) హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్‌ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమ యంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.

# పాలన గాలికి.. ప్రగతి కాటికి..

**ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం**

**మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ నిర్ణయంపై కేటీఆర్ ఫైర్**

**ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని విమర్శ**

**నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని ఆగ్రహం**

**అక్షరకలం ప్రతినిధి హైద్రాబాద్**

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని దుయ్యబట్టారు. నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన పోస్టు పెట్టారు. "నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్. ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ. 897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ. 1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ. 3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# రాజకీయ నిరంకుశం ప్రమాదం

**అధికారంలో ఉన్నప్పుడే జాగ్రత్తలు అవసరం**

**న్యూఢిల్లీ,**

అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఎన్టీఆర్ లాంటి వారు కూడా ప్రజాగ్రహంలో కొట్టుకు పోయారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అడ్రస్ లేకుండా పోయారు. ప్రజలు ఛీదరించుకుంటే ఎంతటి వారైనా మట్టి కరవాల్సిందే. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివృద్దిని పక్కన పెట్టి బుజ్జగింపురాజకీయాలను చేస్తున్నారు. తెలంగాణలో ఇలాగే ఓటమికి ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ జగన్ ఇద్దరూ తమ ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. అప్పులతో రాష్ట్రాలను కోలుకోకుండ చేశారు. అధికారంలో ఉన్నవారు అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో నేతలు విఫలమవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడుపుతున్నారు. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉంటే జరిగే అనర్థాలకు జగన్, కెసిఆర్‌లు ప్రత్యక్ష ఉదాహరణలు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఇప్పుడు ప్రతిపక్షానికి కూడా పనికి రాకుంఆ పోతున్నారు.

# పారిశుధ్య పనులకు పెద్దపీట

**సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం**

**విజయవాడ,**

ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్ణాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## పహల్గామ్ ఉగ్రవాదుల హతం

## నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

**శ్రీనగర్,**

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది. హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు.

# షటిల్ ఆడుతూ కుప్పకూలిన యువకుడు

**హైదరాబాద్,**

షటిల్ ఆడుతుండగా నాగోల్ లో గుండెపోటుతో యువకుడు మృతి చెందాడు. ఖమ్మం జిల్లాలో తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ (25) హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తూ నాగోల్ నివసిస్తున్నాడు. నాగోల్ లోని ఇండోర్ స్టేడియంలో రాకేష్ షటిల్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. రాకేష్ ను పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు చనిపోయాడని వెల్లడించారు. గుండెపోటు-తోనే మృతి చెందినట్లు- వైద్యులు ప్రకటించారు.

# విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు




**అమరావతి**

విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ టెండర్లు పిలిచింది. ఈపీసీ విధానంలో ఈ -టె-ండర్లను ఆహ్వానించింది. ఫేజ్-1లో 38.4 కి.మీ మేర రెండు కారిడార్లలో విజయవాడ మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-1లో నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు.. కారిడార్-2లో బస్‌స్టేషన్ నుంచి పెనమలూరు వరకు మెట్రో నిర్మాణం జరగనుంది. కారిడార్-1లో 4.7 కి.మీ మేర డబుల్ డెక్కర్ ÷-లఫైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. 32 చోట్ల మెట్రో స్టేషన్లు, ఒక చోట అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ రానుంది. ఇప్పటికే విశాఖ మెట్రో రైలు టెండర్లను పిలిచిన విషయం తెలిసిందే.


# బాటసింగారం వద్ద భారీగా గంజాయి పట్టివేత

**రంగారెడి**

ఛ, రంగారెడ్డి జిల్లా బాటసింగారం వద్ద భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం ఈగల్ టీ-మ్, రాచకొండ పోలీసులు తనిఖీలు చేపట్టి.. 935 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు- చెప్పారు. ఎవరికీ అనుమానం రాకుండా గంజాయిని 455 ప్యాకెట్లుగా చేసి పండ్ల ట్రేలల్లో ఉంచి డీసీఎంలో తరలిస్తున్నట్లు- వెల్లడించారు. ముగ్గురు అంతర్‌రాష్ట్ర నిందితులను అరెస్టు చేసినట్లు- చెప్పారు.

# ప్రపంచాన్ని వణికిస్తున్నహెపటైటిస్

## నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా



**న్యూఢిల్లీ**

పంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి. ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు. ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రలు

## ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అధోగతి చేసి జగన్

## విపక్షంగా అభివృద్ధిని అడ్డుకుంటున్నసైకోలు

## వైకాపా నేతల తీరుపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

**అమరావతి,**

ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రముఖ కంపెనీలు గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఈసందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పల్లా శ్రీనివాసరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పిల్ల వైసీపీ సైకోల విష ప్రచారం సృతి మించుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి వచ్చే పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. దెయ్యాల్లా మంచిని జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని దుయ్యబట్టారు. నీచ రాకీయాలు, అబద్ధాలతో వైషమ్యాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి రాక్షస మూకల, సైకో దాక్కున నేతలు అసలు అభివృద్ధి అంటే ఏంటో తెలియని నేతలు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధిపై చీకటి రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకుండా... ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, పిచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారని



దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలని హెచ్చరించారు. అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వికసిస్తుందని ఉద్ఘాటించారు. ఏపీలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టు-బడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు పల్లా శ్రీనివాసరావు. గత ఐదేళ్లు గుడ్డులా పొదుగులో ధ్వజమెత్తారు. నాటి వైసీపీ పాలనలో 'ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది' అంటూ ఒక కోడిగుడ్డు నేత కామెంట్ చేసింది ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరిచి.. నేడు పగిలిన గుడ్డు నుంచి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా నోరు తెరుస్తున్నారని పల్లా శ్రీనివాసరావు విమర్శించారు.

# 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు

## వ్యవసాయమంత్రి అచ్చన్నాయుడు

**శ్రీకాకుళం,**

ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటు-ందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటు-ందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు-



దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక


సంపాదకీయం...

# చెంచుల అస్తిత్వం.. నామరూప విధ్వంసం

ఏనాటిదో నల్లమల! ఎత్తయిన గుట్టలు, దట్టమైన మట్టలు, పుట్టల పుట్టుక ఎప్పటిదో? గుట్టల సానువుల నడుమ సుడులు తిరిగే కృష్ణమ్మ ఈ అడవిలోకి ఎప్పుడొచ్చి చేరిందో? లోకమంతటా అంతరిస్తున్నా పెద్దపులి ఇక్కడ మాత్రం ఉనికి కాపాడుకుంటూ ఎన్నేళ్లుగా నల్లమలను ఏలుతున్నదో? ఏదు, పులి, పూరేడు, అడవికోళ్లలో తమ పూర్వీకుల ఆత్మీయ స్పర్శను తడుముకుంటూ చెంచోళ్లు ఈడికి ఏనాడొచ్చారో? జీవరాశితో కలిసి చెట్ల తొర్రల్లో నివసించే ఆదిమ తెగలు తొర్రల నుంచి పెంట మీదకి ఎప్పుడొచ్చారో?ఎక్కడా దొరకని దివ్యౌషధం సరస్వతి ఆకు అక్కడే ఎందుకు పుట్టిందో? దాన్ని చెంచుల కంట పడకుండా ఈ అడవి ఎందుకు దాచిపెట్టిందో? లోకంలో ఎక్కడా లేనన్ని ఖనిజ నిధి నిక్షేపాలు అడవి తల్లి భూగర్భంలో ఎప్పుడొచ్చి ఒదిగిపోయాయో? ఆ తల్లి గర్భం మీద ఏ ఘడియన దుష్టకన్ను పడిందో? ఆదిమ మానవుని అస్తిత్వం మీద ఈ రాజ్యం ఎప్పుడు పగబట్టిందో? చెంచుల నామరూపాలు చెరిపేయాలని కపటపు కత్తులను ఎప్పటినుంచి పాలకులు నూరుతున్నరో?బహుశా.. అతి త్వరలోనే విదేశీ గుత్త సంస్థలు నల్లమల కడుపు తోడి వజ్రాలు, యురేనియం తదితర ఖనిజ సంపదలను తవ్వి తరలించుకుపోవడం మొదలవుతుందేమో..! రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మూకుమ్మడి దూకుడు చూస్తుంటే అదెంతో దూరం లేదనిపిస్తున్నది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీశైల క్షేత్రానికి పశ్చిమ ద్వారంలో కృష్ణా నదికి దిగువన ఉన్న రెండు పెంటల చారిత్రక ఆనవాళ్లను చెరిపేసింది.దోమలపెంటను బ్రహ్మగిరి, ఈగల పెంటలను కృష్ణగిరిగా పేర్లు మార్చుతూ అధికారిక గెజిట్ విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం కృష్ణమ్మకు ఎగువన ఉన్న సుండిపెంట, సదరంపెంట పేర్లు తుడిచివేయటానికి సిద్ధమైంది. ఇందుకోసం ఆయన ఏకంగా మంత్రివర్గ ఉప సంఘమే వేసిండు. కాకుంటే చంద్రబాబు గుట్టు మనిషి. మర్మం అంత సులువుగా బయటపడదు. అభ్యంతరాలున్న ఊర్ల పేర్లు మార్చుకోవటానికి అని కమిటీని నియమించిండు. ఈ కమిటీ అంతిమ లక్ష్యం సుండిపెంట, సదరంపెంట పేర్లు మార్చడమే.పని నిరాటంకంగా సాగటానికి పాలకులు వ్యూహాత్మకంగా అసత్య ప్రచారాన్ని, అబద్ధపు వాదనను తెరమీదికి తెచ్చారు. శ్రీశైల ఆలయ చరిత్రలో ఈ రెండు పెంటలకు బ్రహ్మగిరి, కృష్ణగిరి అనే పూర్వ నామాలుండేవనే వాదన ప్రచారంలోకి తీసుకువచ్చారు. విచిత్రం ఏమంటే కృష్ణానదికి ఆవలి దిక్కు ఆంధ్రలో ఉన్న సుండిపెంట పూర్వనామం కూడా కృష్ణగిరి అనే పేరే ఉందట. ఇప్పుడు అదే ప్రచారం జరుగుతున్నది. వాస్తవిక చారిత్రక ఆధారాల ప్రకారం సా.శ 375-713 మధ్యకాలంలో విష్ణు కుండినులు శ్రీశైలం పడమర ప్రాంతాన్ని ఏలినట్టు శ్రీశైల స్థల మహాత్యం అనే ప్రాచీన కావ్యం చెప్తున్నది.విష్ణుకుండినుల వంశానికి చెందిన 4వ మాధవ వర్మ కాలంలో సలేశ్వరాన్ని రుద్రకుండం, మల్లెల తీర్థం జలపాతాన్ని విష్ణు కుండం, లొద్ది మల్లయ్య సెలను బ్రహ్మకుండం అని పిలిచినట్టు చరిత్రకారులు చెప్తున్నారు. ఇంతకుమించి జనావాసాలకు వైష్ణవ నామాలున్నట్టు నల్లమల చరిత్రలో లేదు. దీన్ని తెలంగాణకు చెందిన ప్రముఖ చరిత్రకారుడు భిన్నూరి నరసింహాశాస్త్రి (బీఎన్ శాస్త్రి) ధ్రువీకరించారు. ఇందుకు ఆయన మాధవ వర్మ రచించిన 'జనాశ్రయఛందోవిచ్ఛితి' గ్రంథ అంశాలను ఉటంకించినట్టు చరిత్రకారులు చెప్తారు. శాలివాహన శకానికి ముందు వెయ్యేండ్లు, తర్వాత వెయ్యేండ్లు తీసుకున్నా.. దోమలపెంట, ఈగలపెంటలకు కృష్ణగిరి, బ్రహ్మగిరి అనే పూర్వ నామాలు లేనే లేవని చెప్తున్నారు. పైగా శ్రీశైల క్షేత్రం మల్లయ్య స్థావరం.ఇక్కడి అణువణువూ శివనామ స్మరణమే. వైష్ణవ ఆరాధన లేని చోట కృష్ణగిరి, బ్రహ్మగిరి అని నామకరణం చొప్పించటం వెనుక చెంచుల ఉనికిని సజీవ సమాధి చేసే పన్నాగం దాగి ఉన్నదని సామాజిక శాస్త్రవేత్తల అనుమానం.పెంటలు చెంచుల జనావాసాలు. చెంచు పరిభాషలో పెంట అంటే బయలు భూమి. ద్రవిడ భాషకు మూల మాతృక. నాలుగైదు గుడిసెలు దూరం దూరంగా పొందిస్తే అదో పెంట. ఆకలి తీర్చే జల, జంతు, వృక్షాది భౌతిక క్రియాశీలక ప్రభావాన్ని బట్టి ఆ పెంటకు పేరు పుట్టి స్థిరపడుతుంది. దోమలపెంట అని పేరు అట్లా వచ్చిందే. కృష్ణానది ఒడ్డుకు కాస్త దూరంగా ఉండే పెంట అది. రోడ్డు మార్గం లేనప్పుడు చెంచులు మిరాశీ తీసుకొని భక్తులను దోనెలలో నది దాటించేవారట. దోనెల ప్రయాణం అక్కడి విశిష్టత. దోనెలు నడిపే చెంచులు నాలుగు గుడిసెలు వేసుకున్నారు.అట్లా అది దోనెలపెంటగా నామం స్థిరపడ్డది. 1960 దశకంలో శ్రీశైలం డ్యాం నిర్మాణం కోసం పొరుగు ప్రాంతాల నుంచి వలస వచ్చిన కూలీలు, దోనెలపెంటను ఆవాసంగా చేసుకున్నారు. వారి ఉచ్ఛారణలోని ధ్వని ఉత్పత్తి మార్పుతో అది దోమలపెంటగా నామ రూపాంతరం చెందింది. అట్లాగే దీనికి ఆనుకొనే ఉన్న ఎలగుంతల పెంట నాగరిక మానవ సాంగత్యంతో ఈగలపెంటగా మారినట్టు చెంచు జనపదంలో ఉన్నది. కృష్ణా నదిలో పట్టిన చేపలు ఎలగుంతలపెంటలోనే విక్రయాలు జరిగేవి. చేపల వాసనకు ఈగలు ముసిరేవట. అట్లా ఎలగుంతలపెంట ఈగలపెంటగా ప్రాచుర్యంలోకి వచ్చింది.తెలుగు రాష్ట్రాల్లో విస్తరించిన నల్లమలలో 338 చెంచు పెంటలు, వేరుబడ్డ తెలంగాణలో 169 పెంటలున్నాయి. కానీ, పాలకుల దృష్టి నాలుగు పెంటల మీద పడటానికి బలమైన కారణం ఉన్నది. శ్రీశైల యాత్ర స్థలంలో ఉన్న ఈ పెంటలు చెంచు అస్తిత్వపు పునాదులు. చెంచుల ఉనికి బయటి ప్రపంచానికి తెలియజెప్పే దీపస్తంభాలు.దేశం నలుమూలల నుంచి వచ్చే తీర్థవాసీలు, దేశ దేశాల నుంచి అరుదెంచు ప్రవాసీలు ఈ మూడు పెంటలను దాటిపోయే మల్లన్న దర్శనం చేసుకోవాలి. ఆ సందర్భంలో ఆకర్షణ స్వభావంతో ఉన్న 'పెంట' అనే పేరు మీదికి దృష్టివెళ్లడం, చర్చ జరగటం, చెంచుల ఉనికి, జీవన గతులు, బహుళజాతి సంస్థల ప్రయత్నాలు, పాలకుల కుట్రలు బహిర్గతం కావటం అతి సాధారణ చర్య. అట్లా నల్లమల చెంచు అస్తిత్వం విశ్వవ్యాప్తమైంది. వారిమీద అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు జరిగాయి. స్వచ్ఛంద సంస్థలు తరలివచ్చాయి. ఆపద వచ్చినప్పుడు వారికి ప్రజా సంఘాలు తోడు నిలబడ్డాయి.నల్లమలలో లక్ష ఎకరాల సాగు భూమి ఉన్నదని, ఈ భూమిని అభివృద్ధి చేసి చెంచులను వ్యవసాయం వైపు మళ్లించాలని 1941లో లండన్ వర్సిటీకి చెందిన మనూజ శాస్త్ర ఆచార్యుడు, సామాజిక శాస్త్రవేత్త హైమన్ డార్ఫ్ ప్రతిపాదించారు. చెంచులు వ్యవసాయ మెళకువలు నేర్చుకొని, వ్యవసాయం మీద పట్టు సాధించేవరకు నల్లమల అటవీ భూములను పశువుల మేతకు కేటాయించి, చెంచులను పశువుల కాపరులను చేయాలని సూచించారు. హైమన్‌డార్ఫ్ సూచనను నిజాం స్టేట్ 1942 మార్చి 1న ఆమోదించింది. అడవి మధ్యలోని మైదాన భూములను చెంచులకు రిజర్వ్ చేస్తూ ఫర్మానా జారీచేసింది. ఈ ఉత్తర్వులతో సాగుకు అనుకూలంగా ఉన్న లక్ష ఎకరాల భూమి చెంచుల అధీనంలోకి వెళ్లిపోయింది. ఇదంతా అడవి నుంచి చెంచులను తరలించే పాలకుల ఆలోచనలకు విఘాతం కలిగించింది.అయినా.. ఆదివాసీ చెంచుల మీద రాజ్యం ఆగి ఆగి దాడులు చేస్తూనే ఉన్నది. ప్రజలను, ప్రజా సంఘాలను ఏమార్చే ఎత్తుగడలు వేస్తూనే ఉన్నది. ఇదంతా ఒక పద్ధతి ప్రకారం జరుగుతున్నది. మొదట పోలీసు బలగాలు అడవిలోకి చొరబడ్డాయి. అన్నలు, ఆదివాసీల హననం జరిగిపోయింది. తర్వాత పులుల సంరక్షణ కోసమంటూ చెంచుల వెంట పడ్డారు. మూడో దశలో బహుళజాతి కంపెనీల హెలికాప్టర్లు అడవి మీద ఎగిరాయి. కింది నుంచి బోరు మిషన్లు అడవిలోకి చొరబడ్డాయి. అగో.. అప్పుడు కానీ పాలకవర్గాల మర్మం బయటపడలేదు. డిబీర్స్ కంపెనీ హెలికాప్టర్లు వజ్రాల శోధన, మరో బహుళజాతి బోరు మిషన్లు యురేనియం ఖనిజ నిక్షేపాల పరిశోధన కోసమే ఈ విధ్వంసం అని.ఇప్పుడూ అటువంటి కుట్రే కేంద్ర ప్రభుత్వం చేస్తున్నది. చెంచులు అనే భావాన్ని సమాజ దృష్టి నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నది. చెంచులు, వారి జీవనగతుల మీద చర్చకు అవకాశం లేకుండా పెంటల పేర్లు తొలగిస్తున్నది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భుజం మీద తుపాకీ పెట్టి చెంచుల అస్తిత్వాన్ని కాల్చి పారేస్తున్నది. దోమలపెంట, ఈగలపెంట, సుండిపెంట, సదరంపెంట పేర్లు మార్చటం ద్వారా చెంచుల అస్తిత్వాన్ని సజీవ సమాధి చేస్తున్నది. పుట్టిన చోటనే చెంచులను పరాయిలను చేయటమే కాదు, ఇప్పుడక్కడ చెంచులే లేకుండా చేశారు. చెంచేతర జనులను నింపేశారు.

# గంభీర్‌పై వేటుకు సిద్ధం

## కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్?



మన తెలంగాణ/ క్రీడా విభాగం: ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా తేలిపోతోంది. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో ఇప్పటికే 2-1తో వెనుకంజలో నిలిచిన భారత్ నాలుగో టెస్టులోనూ డ్రా ముగించింది. అయితే టీమిండియా వైఫల్యం నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీపై ఇంటిబయటా తీవ్ర విమర్శలు వెల్లువెత్తున్నాయి. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన నుంచి టీమిండియా టెస్టులో రాణించలేకపోతోంది. వరుస ఓటములతో సతమతమవుతోంది. గంభీర్ కోచ్‌గా భారత్ ఇప్పటి వరకు 14 టెస్టులో ఆడింది. వాటిలో నాలుగు మ్యాచ్‌లలో మాత్రమే విజయం సాధించింది. కోచ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా.. బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను 2-0తో గెలిచింది.ఆ తర్వాత ఒక్క సిరీస్ గెలవలేదు. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో అనూహ్యంగా 3-0తో రోహిత్ సేన క్లీన్ స్వీప్ అయ్యింది. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై ఓ టెస్ట్ సిరీస్‌లో టీమిండియా క్లీన్‌స్వీప్ అవ్వడం అదే తొలిసారి. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 3-1తో టీమిండియా చేజార్చుకుంది. ఈ సిరీసఖలో తొలి టెస్టులో గెలిచిన టీమిండియా వరుసగా మూడు టెస్టుల్లో ఓటమిపాలైంది. చివరి టెస్టును డ్రాగా ముగించి పరువు నిలబెట్టుకుంది. ఈ పరాజయాలతో డబ్ల్యూటిసి 2025 ఫైనల్ చేరుకోవాల్సిన టీమిండియా అవకాశాన్ని చేజార్చుకుంది. ఇక తాజా జరుగుతున్న సిరీస్‌లో ఇంగ్లండ్‌పై తొలి మూడు టెస్టుల్లో విజయం కోసం ఆఖరివరకు పోరాడిన గిల్‌సేన ఒక టెస్టులో మాత్రమే విజయం సాధించింది. రెండింటిలో ఇంగ్లండ్ గెలుపొందగా..ఒక మ్యాచ్‌లోనే భారత్ గెలుపొందింది. అనంతరం జరిగిన నాలుగో టెస్టునూ డ్రా ముగించింది. దీంతో టెస్ట్ ఫార్మాట్ టీమిండియా హెడ్ కోచ్‌గా వ్యూహాలు రచించడంలో గంభీర్ తీవ్రంగా విఫలమయ్యాడనే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అతన్ని కోచ్‌గా తప్పించాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. బిసిసిఐ సయితం అందుకు పావలు కదుపుతున్నట్టు తెలుస్తోంది. గంభీర్ స్థాన్ మాజీ దిగ్గజం ఎన్‌సిఎ ఛీఫ్ వివిఎస్ లక్షణ్‌ను కోచ్‌గా నియమించాలనే బిసిసిఐ భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ విషయంపై బిసిసిఐ ఎటువంటి అధికారికంగా తెలుపకపోయినా ఇంగ్లండ్‌తో సిరీస్ ముగిసిన అనంతరం చర్యలు ఉండవచ్చనే వార్తలు నెట్టింట్లో ప్రచారమవుతున్నాయి.

# జడేజా, సుందర్ సెంచరీలు

### ఓటమి తప్పించుకున్న భారత్

### నాలుగో టెస్టు డ్రా

### 2-1తో ఆదిక్యంలోనే ఇంగ్లండ్

మాంచెస్టర్: టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కింది. ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్టు డ్రా ముగిసింది. రవీంద్ర జడేజా 107 నాటౌట్ (185 బంతులు: 13ఐ4, 1ఐ4), వాషింగ్టన్ సుందర్ 101 నాటౌట్ (206 బంతులు: 9ఐ4, 1ఐ6) అజేయ శతకాలతో రాణించడంతో డ్రా చేసుకుంది. ఈ ఇద్దరూ ఐదోవికెట్ 203 పరుగులు జోడించి టీమిండియాకు ఓటమి నుంచి తప్పించారు. 174/2 ఓవర్ నైట్ స్కోర్‌తో ఆఖరిరోజు ఆటను ప్రారంభించిన టీమిండియా చివరి రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 145 ఓవర్లలో 4 వికెట్లకు 430 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ డ్రా అయినా ఈ సిరీస్‌లో ఆతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలోనే కొనసాగుతోంది. ఓవర్‌నైట్ బ్యాటర్ కెఎల్ రాహుల్ 90 (230 బంతులు: 8ఐ4) మూడు పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగాడు. బెన్ స్టోక్స్ స్టన్నింగ్ డెలివరీకి ఎల్‌బిగా వెనుదిరిగాడు. చివరి టెస్ట్ ఓవల్ వేదికగా బుధవారం ప్రారంభం కానుంది.




# ఎబిడి మాస్ ఇన్నింగ్స్.. మరో విధ్వంసకర శతకం




వరల్డ్ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్‌లో సౌతాఫ్రికా దిగ్గజ బ్యాట్స్‌మెన్ ఎబి డివిలియర్స్ ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తున్నాడు. తొలి మ్యాచ్ నుంచి అద్భుతమైన ఫామ్‌తో అదరగొడుతున్న ఎబిడి గురువారం ఇంగ్లండ్ ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 41 బంతుల్లో సెంచరీ చేసి శభాష్ అనిపించుకున్నాడు. కాగా, నేడు ఆస్ట్రేలియా ఛాంపియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మరోసారి తన బ్యాట్‌ని ఝుళిపించాడు.ఈసారి కేవలం 39 బంతుల్లోనే సెంచరీ సాధించి తనకు తానే సాటి అని నిరూపించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 46 బంతులు ఎదురుకున్న డివిలియర్స్ 15 ఫోర్లు, 8 సిక్సులతో 123 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. డివిలియర్స్‌తో పాటు జెజె స్మట్స్ కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. 53 బంతులు ఎదురుకొని 85 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత వచ్చిన ఆటగాళ్లు పెద్దగా రాణించకపోయినా.. సౌతాఫ్రికా 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 241 పరుగులు చేసింది. ప్రస్తుతం బ్యాటింగ్ చేస్తున్న ఆస్ట్రేలియా 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 73 పరుగులు చేసింది.

# శుభ్‌మాన్ జోరు.. నాలుగో టెస్ట్‌లో సూపర్ సెంచరీ..

మాంచెస్టర్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీం ఇండియా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ శతకం సాధించాడు. ఐదో రోజు 174/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆట ప్రారంభించిన భారత్.. కొంత సమయంలోనే కెఎల్ రాహుల్ వికెట్‌ను కోల్పోయింది. బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో రాహుల్(90) సెంచరీకి చేరువలో ఔట్ అయ్యాడు. ఈ నేపథ్యంలో గిల్ పట్టువదలకుండా బ్యాటింగ్ చేస్తూ వచ్చాడు. మరోవైపు వాషింగ్టన్ సుందర్ కూడా అతనికి మంచి మద్దతు ఇచ్చాడు. దీంతో 228 బంతుల్లో 12 ఫోర్ల సహాయంతో గిల్ సెంచరీ సాధించాడు.ఈ సిరీస్‌లో గిల్ మొత్తం నాలుగు సెంచరీలు చేశాడు. ఈ క్రమంలో గిల్ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి సిరీస్‌లోనే నాలుగు సెంచరీలు చేసిన ఆటగాడిగా గిల్ నిలిచాడు. ఒక టెస్ట్ సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక శతకాలు చేసిన మూడో ఆటగాడిగా కూడా గిల్ రికార్డు సాధించాడు. గతంలో సునీల్ గవాస్కర్, విరాట్ కోహ్లీలు ఒక సిరీస్‌లో నాలుగు సెంచరీలు చేశారు. ఇక టెస్ట్ కెప్టెన్‌గా ఒక సిరీస్‌లో అత్యధిక శతకాలు సాధించిన ఆటగాడిగా కూడా గిల్ రికార్డుల్లోకెక్కాడు. సర్ డాన్ బ్రాడ్‌మాన్, సునీల్ గవాస్కర్ తర్వాత ఈ రికార్డు సాధించిన ఆటగాడిగా గిల్ నిలిచాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే.. సెంచరీ చేసిన కొంత సమయానికే జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో గిల్ (103) ఔట్ అయ్యాడు. దీంతో లంచ్ బ్రేక్ సమయానికి 89 ఓవర్లలో భారత్ 4 వికెట్ల నష్టానికి 223 పరుగులు చేసింది. క్రీజ్‌లో సుందర్ (21), జడేజా(0) ఉన్నారు. ఈ ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించాలంటే.. భారత్ ఇంకా 88 పరుగులు చేయాలి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# భారత ఆర్మీపై గౌరవం ఉంటే.. ఆ పని చేయండి: అభిమానుల డిమాండ్



పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్‌పై దేశ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆ దేశంతో టీం ఇండియా క్రికెట్ ఆడొద్దని మాజీలు, అభిమానులు నిర్ణయం తీసుకున్నారు. తాజాగా వరల్డ్ ఛాంపియన్‌షిప్ లెజెండ్స్‌లో కూడా పాకిస్థాన్‌తో మ్యాచ్‌ని రద్దు చేసుకున్నారు. అయితే తాజాగా ఆసియాకప్ షెడ్యూల్‌ని ప్రకటించారు. ఇందులో భారత్, పాకిస్థాన్‌లు రెండుసార్లు తలపడనున్నాయి. అయితే ఈసారి హోస్టింగ్ హక్కులు భారత్‌వే అయినా.. మ్యాచ్‌లు మాత్రం యుఎఇలో నిర్వహిస్తున్నారు. దీంతో బిసిసిఐపై అభిమానులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. బాయ్‌కాట్ ఆసియాకప్ అంటూ సోషల్‌మీడియాలో ట్రెండింగ్ చేస్తున్నారు.కార్గిల్ విజయ్ దివస్ రోజున ఆసియాకప్ షెడ్యూల్‌ని ప్రకటించడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. సెప్టెంబర్ 14న ఆదివారం భారత్–పాకిస్థాన్ మ్యాచ్ జరుగనుంది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు మంచి ఫండింగ్ వస్తుందని.. మళ్లీ దానిని భారత్ మీదనే ఉపయోగిస్తారని ఓ అభిమాని కామెంట్ చేశారు. భారత ఆర్మీపై ఏ మాత్రం గౌరవం ఉన్నా ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్‌లు ఆడొద్దు అని మరో వ్యక్తి పేర్కొన్నాడు. "ఓవైపు ఆపరేషన్ సింధూర్ కొనసాగిస్తామని కేంద్రం చెప్తుంటే.. బిసిసిఐ మాత్రం పాకిస్థాన్‌తో మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధం కావడం పూర్తిగా అవమానకరం అని ఇంకో వ్యక్తి కామెంట్ చేశాడు. భారత్ పాకిస్థాన్‌తో మ్యాచులు ఆడితే.. ఆ దేశానికి భారీగా ఆదాయం వస్తుందని.. ఆ డబ్బులను తిరిగి మనమీదే దాడి చేసేందుకు ఉపయోగిస్తుందని మరో వ్యక్తి అన్నాడు.

# భారత్‌కు భారీ ఊరట.. పంత్ విషయంలో క్లారిటీ..

మాంచెస్టర్: ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో భారత్ తీవ్రంగా పోరాడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 311 పరుగుల భారీ ఆధిక్యం సాధించి టీం ఇండియాకు సవాల్ విసిరింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో భారత్ సున్న పరుగుల వద్దే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో కెఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్ జట్టు స్కోర్ బోర్డును ముందుకు నడిపిస్తున్నారు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 2 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. క్రీజ్‌లో రాహుల్(87), గిల్ (78) ఉన్నారు. భారత్ ఆధిక్యంలోకి రావాలంటే ఇంకా 137 పరుగులు చేయాలి. పరిస్థితిలో భారత్ ఓడిపోకుండా ఉండాలి అంటే.. కనీసం రెండు సెషన్ల పాటు బ్యాటింగ్ చేసి లోటును పూరించుకొని.. అదనంగా 200 పరుగులు అయినా చేయాలి. లేదా ఈ రోజు మొత్తం బ్యాటింగ్ చేయాలి. కాబట్టి ఇప్పుడున్న బ్యాటర్లు కనీసం ఒక్క సెషన్ పాటు ఇంగ్లండ్ బౌలర్లను ఎదురుకొవాలి. ఆ తర్వాత బ్యాటింగ్ భారమంతా.. రిషబ్ పంత్‌పై (%=అంప్తుఎప్త్రఖుత్%) పడుతుంది. తొలి ఇన్నింగ్స్‌లో పంత్‌కు తీవ్ర గాయమైన విషయం తెలిసిందే. అయినా గాయాన్ని లెక్క చేయకుండా పంత్ బ్యాటింగ్‌కి వచ్చి హాఫ్ సెంచరీ చేశాడు. కీపింగ్ మాత్రం ధృవ్ జురేల్ చేశాడు. ఇప్పుడున్న పరిస్థితిలో పంత్ బ్యాటింగ్‌కి వస్తాడా..? రాడా..? అనే విషయంలో అంతా సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో పంత్ రెండో ఇన్నింగ్స్‌లో కచ్చితంగా బ్యాటింగ్ చేస్తాడని.. కోచ్ సితాన్షు కొటక్ పరోక్షంగా ధృవీకరించాడు."ప్రస్తుత పరిస్థితిలో ప్రతి బంతి కీలకమే. ప్లాన్ ప్రకారం కాకుండా.. అప్పటికప్పుడు బంతిని ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. రిస్క్ షాట్లకు పోవద్దు. ఒక్కసారి కుదురుకున్నాక అప్పుడు షాట్లు ఆడితే ప్రత్యర్థిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇంకా బ్యాటింగ్ చేసేవాళ్లంగా అనుభవం ఉన్నావాళ్లే. ఇప్పుడు స్కిల్ కంటే మానసికంగా బలంగా ఉండాలి. ఆ విషయంలో రిషబ్ పంత్ ముందుంటాడు. రెండో ఇన్నింగ్స్‌లో తప్పకుండా బ్యాటింగ్ చేస్తాడని అనుకుంటున్నా" అని సితాన్షు పేర్కొన్నాడు.



# నాలుగో రోజు ముగిసిన ఆట.. పోరాడుతున్న గిల్, రాహుల్




ఇంగ్లాండ్ జట్టుతో జరుగుతున్న నాలుగో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా రెండో ఇన్నింగ్స్ లో రెండు కీలక వికెట్లు కోల్పోయి 174 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ శుభ్ మన్ గిల్(78), కెఎల్ రాహుల్(87)లు ఉన్నారు. భారత్ ఇంకా 137 పరుగుల వెనుకంజలో ఉంది. కాగా, ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్.. తొలి ఇన్నింగ్స్ లో 358 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లాండ్ జట్టు 669 పరుగుల భారీ స్కోరు సాధించి.. 311 పరుగుల ఆధిక్యాన్ని దక్కించుకుంది. జో రూట్(150), బెన్ స్టోక్స్(141) భారీ శతకాలతో విజృంభించారు. వీరితోపాటు ఓపెనర్లు జాక్ క్రాలీ(84), డకెట్(94), పోప్(71)లు అర్థ సెంచరీలతో రాణించారు. దీంతో తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ జట్టు 669 పరుగులు చేసి ఆలౌటైంది. దీంతో 310 పరుగుల భారీ ఆధిక్యాన్ని సాధించింది.అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ కు బిగ్ షాక్ తగిలింది. ఇంగ్లాండ్ బౌలర్ క్రిస్ వోక్స్ తొలి ఓవర్ లోనే ఓపెనర్ యశస్వీ జైస్వాల్(0), సాయి సుదర్శన్(0)లను ఔట్ చేసి భారత్ ను దెబ్బ కొట్టాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన కెప్టెన్ గిల్ తో కలిసి మరో వికెట్ పడకుండా కెఎల్ రాహుల్ జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్స్ ను చక్కదిద్దారు. ఇద్దరూ ఇంగ్లాండ్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో మొదట అర్థ శతకం పూర్తి చేసుకోగా.. తర్వాత రాహుల్ హాఫ్ సెంచరీ సాధించారు. ఆ తర్వాత కూడా ఇంగ్లాండ్ బౌలర్లకు ఏ మాత్రం ఛాన్స్ ఇవ్వకుండా క్రీజులో పాతుకుపోయి భారత్ కు 174 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు. వీరుద్దరు రాణించడంతో టీమిండియా ప్రస్తుతం మెరుగైన స్థితిలో నిలిచింది. ఇక, రేపు చివరి రోజు కావడంతో మ్యాచ్ ను డ్రాగా ముగించేందుకు భారత్ ప్రయత్నించే అవకాశం ఉండగా.. టీమిండియాను త్వరగా ఆలౌట్ చేస్తే విజయం సాధించొచ్చని ఇంగ్లాండ్ భావిస్తోంది. మరి రేపు, భారత బ్యాట్స్ మెన్స్ ఏ మేరకు రాణిస్తారో చూడాలి.

# యుఎఇ వేదికగా ఆసియా కప్ 2025.. ఎప్పటి నుంచి ప్రారంభమంటే?

న్యూఢిల్లీ:

భారత్, పాకిస్తాన్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతల కారణంగా ఆసియా కప్ 2025 భవిష్యత్తు అనిశ్చితిలో పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ మెగా టోర్నమెంట్ కు అన్ని అడ్డంకులు తొలిగిపోయాయని.. అంతేకాదు, షెడ్యూల్ ను ఖరారు చేసినట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఎసిసి) అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ శనివారం వెల్లడించారు. యుఎఇ వేదికగా ఆసియా కప్ 2025ను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 9 నుండి 28 వరకు ఈ టోర్నమెంట్ జరుగుతుందని చెప్పారు."యుఎఇలో ఎసిసి పురుషుల ఆసియా కప్ 2025 తేదీలను వెల్లడించడానికి నేను సంతోషిస్తున్నాను. ప్రతిష్టాత్మక టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరుగుతుంది. వివరాల షెడ్యూల్ త్వరలో విడుదల అవుతుంది" అని నఖ్వీ పోస్ట్ చేశారు. జూలై 24న జరిగిన ఎసిసి సమావేశంలో ఈ ఈవెంట్ వేదికను నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మెగా టోర్నీలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంకతో సహా ఎనిమిది జట్లు పోటీ పడనున్నాయి.కాగా, 2023లో ఫైనల్‌లో శ్రీలంకను ఓడించి టోర్నమెంట్‌ను గెలుచుకున్న టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచింది.




# క్రికెట్‌కు వేద కృష్ణమూర్తి గుడ్‌బై

టీమిండియా మహిళా క్రికెటర్ వేద కృష్ణమూర్తి అనూహ్య నిర్ణయం తీసుకుంది. 32 ఏళ్ల వేద శుక్రవారం అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా




వేదికగా వెల్లడించింది. 2011లో అంతర్జాతీయ క్రికెట్‌కు శ్రీకారం చుట్టిన వేద టీమిండియాలో స్టార్ క్రికెటర్‌గా పేరు తెచ్చుకుంది. అద్భుత బ్యాటింగ్‌తో పలు మ్యాచుల్లో జట్టుకు అండగా నిలిచింది. కర్ణాటకలోని కడూర్ అనే చిన్న పట్టణం నుంచి వచ్చిన వేద మెరుగైన ప్రదర్శనతో టీమిండియాపై తనదైన ముద్ర వేసింది. వన్డే, టి20 వరల్డ్‌కప్‌లలో రన్నరప్‌గా నిలిచిన భారత జట్టులో వేద సభ్యురాలిగా ఉంది. వేద 48 వన్డేలు, 76 టి20లలో భారత్‌కు ప్రాతినిథ్యం వహించింది. అంతర్జాతీయ కెరీర్‌లో వే 1704 పరుగులు చేసింది.

# సెమీస్‌లో సాత్విక్ జోడీ

ఇక్కడ జరుగుతున్న చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన సాత్విక్ సాయిరాజ్‌చిరాగ్ శెట్టి జోడీ పురుషుల డబుల్స్ విభాగంలో సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది.



మహిళల సింగిల్స్ భారత సంచలనం ఉన్నతి హుడా పోరాటం క్వార్టర్ ఫైనల్లోనే ముగిసింది. ఉన్నతి శుక్రవారం జరిగిన పోరులో జపాన్ షట్లర్ యమగూచి చేతిలో పరాజయం పాలైంది. యమగూచి 2116, 2112తో ఉన్నతిని ఓడించింది. ఇక సాత్విక్ జంట క్వార్టర్ ఫైనల్లో 2118, 2114తో అమెరికాకు చెందిన ఓంగ్‌టియో జోడీపై విజయం సాధించింది. చివరి వరకు నిలకడగా ఆడిన సాత్విక్ జోడీ వరుసగా రెండు సెట్లు గెలిచి సెమీస్‌కు చేరుకుంది.

# స్టేడియంలో ఏడ్చేసిన కరుణ్.. రిటైర్‌మెంట్‌కి ఇది సూచనా.?

మాంచెస్టర్: ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టీం ఇండియా టెస్ట్ జట్టులో చోటు దక్కించుకున్నాడు కరుణ్ నాయర్ అయితే తనకు దొరికిన అవకాశాన్ని మాత్రం సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో జట్టులో అడుగుపెట్టిన ఇతను ఆడిన మూడు టెస్టుల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. దీంతో నాలుగో టెస్ట్‌లో అతన్ని పక్కన పెట్టారు. అయితే ఇప్పుడు కరుణ్ నాయర్ టెస్ట్ క్రికెట్ కెరీర్ కొనసాగింపుపై చర్చ నడుస్తోంది.2016లో టెస్ట్ క్రికెట్‌లో అడుగుపెట్టిన కరుణ్ ఇంగ్లండ్‌తో చెపాక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ట్రిపుల్ సెంచరీతో అదరగొట్టాడు. అది మినహా అతను గొప్పగా ఆడిన ఇన్నింగ్స్ లేవు. అసలు కరుణ్‌కు ఎక్కువగా అవకాశాలు రాలేదు. దేశవాళీ క్రికెట్‌లో మంచి ప్రదర్శన చేశాడనే ఇప్పుడు ఇంగ్లండ్ పర్యటనకు అతన్ని సెలక్ట్ చేశారు. కానీ, అతనిపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. అయితే కరుణ్ నాయర్‌కి సంబంధించిన ఫోటో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.నాలుగో టెస్ట్‌లో కరుణ్‌కు నో చెప్పి అతని స్థానంలో సాయి సుదర్శన్‌ని జట్టులోకి తీసుకున్నారు. దొరికిన అవకాశాన్ని సాయి సద్వినియోగం చేసుకున్నాడు. 151 బంతుల్లో 7 ఫోర్లతో 61 పరుగులు చేశాడు. దీంతో సాయి ఇలాగే రాణిస్తే.. కరుణ్ నాయర్‌కు చెక్ పడినట్లే అని నవజ్యోత్ సింగ్ సిద్ధూ సహా పలువురు మాజీలు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో స్టేడియంలో కూర్చొని కరుణ్ నాయర్ కంటతడి పెట్టుకోగా.. అతన్ని టీం ఇండియా ఓపెనర్ కెఎల్ రాహుల్ ఓదారుస్తున్న ఫోటో ఒకటి చక్కర్లు కొడుతోంది. ఆశించిన స్థాయిలో ప్రదర్శన చేయలేకపోయిన కరుణ్.. ఇక టెస్ట్ క్రికెట్‌కి రిటైర్‌మెంట్ ప్రకటించే అవకాశం ఉందని అభిమానులు అనుకుంటున్నారు. మరి దీనిపై నిజానిజాలు తెలియాలంటే.. కొంతకాలం ఆగాల్సిందే.

# సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన

## బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం

**అమరావతి,**

సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని



నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు- చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ - ఏపీ ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. గతంలో



జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు-.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు- తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు-.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు- ధరల్లో ఉండేలా చూడడంతో పాటు-.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణ హితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్‌గా సింగపూర్ అర్బన్ రీడెవల్పమెంట్ అథారిటీ- మార్చడం ఆకట్టు-కుందని చంద్రబాబు అన్నారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ-, సింగపూర్ కార్పోరేషన్ ఎంటర్ ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై ఈ భేటీ-లో చర్చించారు. ఏపీలో, అమరావతిలో చేపట్టబోయే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు అధికారులను ముఖ్యమంత్రి కోరారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు, ప్రణాళికలను వారితో పంచుకున్నారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.



# గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు



## సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం

### గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులల్లో సహకరించండి

### సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు













## చర్చలు

**అమరావతి,**

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు- పునరావృతం కాకుండా రికార్డులు సరి చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక






# బాలీవుడ్ బిగ్ మూవీలో..

యంగ్ బ్యూటీ శ్రీలీల ప్రస్తుతం వరుస సినిమాలో టాలీవుడ్‌లో ఫుల్ బిజీగా మారింది. హిట్, ఫ్లాపుతో సంబంధం లేకుండా.. పెద్ద-చిన్న హీరోలతో సంబంధం లేకుండా ఈ బ్యూటీ వరుసబెట్టి సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. ఇక ఈ బ్యూటీ బాలీవుడ్‌లోనూ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇప్పటికే యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ నటిస్తున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది ఈ చిన్నది. అయితే, ఈ సినిమా ఇంకా రిలీజ్ కాకముందే, ఇప్పుడు బాలీవుడ్‌లో ఓ పెద్ద ప్రాజెక్ట్ ( పట్టేసిందట. స్టార్ హీరో రణవీర్ సింగ్ నటించబోయే ఓ క్రేజీ ప్రాజెక్టులో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో మరో నటుడు బాబీ డియోల్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడట. ఈ సినిమాతో బాలీవుడ్‌లోనూ క్రేజీ హీరోయిన్‌గా మారేందుకు శ్రీలీల గట్టి ప్లాన్ చేస్తున్నట్లు బి-టౌన్ వర్గాలు చెబుతున్నాయి.



# వినాయక చవితి స్పెషల్‌గా..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్  హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం పెద్ది. అయితే శరవేగంగా ఈ సినిమాను పూర్తిచేస్తున్నాడు రామ్ చరణ్. సినిమా నుంచి ఇప్పటికే గ్లింప్స్ రిలీజైంది. సూపర్ సక్సెస్ అయింది. ఇప్పుడు ఈ సినిమా మ్యూజికల్ జర్నీని ప్రారంభించాలని యూనిట్ నిర్ణయించింది. అన్నీ అనుకున్నట్టు జరిగితే వినాయక చవితి స్పెషల్‌గా 'పెద్ది' ఫస్ట్ సింగిల్‌ని లాంచ్ చేస్తారని తెలిసింది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్  సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నాడు. చరణ్ సినిమాకు రెహ్మాన్ మ్యూజిక్ అందించడం ఇదే తొలిసారి. ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.



# 'ఫైటర్ శివ' ఫస్ట్ లుక్

అరుణగిరి ఆర్ట్, కౌండిన్య ప్రొడక్షన్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఫైటర్ శివ ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ని దర్శకులు సంపత్ నంది చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ చిత్రానికి ప్రభాస్ నిమ్మల దర్శకత్వం వహిస్తున్నారు మణికంఠ, కథానాయకుడుగా ఐరా బన్సాల్ కథానాయకిగా నటించారు. ఈ చిత్రంలో ఇన్విస్టిగేషన్ ఆఫీసర్‌గా సునీల్,  వికాస్ వశిష్ట ప్రత్యేక పాత్రలు పోషించారు.



# మంచి కథ, భావోద్వేగాలున్న సినిమా

సూపర్ స్టార్ రజనీకాంత్, లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్ లో ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ నిర్మించిన క్రేజీ పాన్ ఇండియా యాక్షన్ మూవీ కూలీ.  కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆమిర్ ఖాన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ ముఖ్య పాత్రల్లో కనిపిస్తున్నారు. డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ఆసియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆగస్టు 14న ఈ చిత్రం గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రుతి హాసన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "కూలీ సినిమాలో -రజినీకాంత్‌తో కలిసి వర్క్ చేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను.-ఈ సినిమాలో నా క్యారెక్టర్‌కు ఆడియన్స్ తప్పకుండా కనెక్ట్ అవుతారని నమ్మకం ఉంది. ముఖ్యంగా అమ్మాయిలు చాలా కనెక్ట్ అవుతారు. ఈ సినిమాలో నేను సత్య రాజ్ అమ్మాయిగా కనిపిస్తాను. నాగార్జున, ఉపేంద్ర వంటి సూపర్ స్టార్స్‌తో ఒకే సినిమాలో పని చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది. ఇది చాలా స్పెషల్ మూవీ. రజనీకాంత్ క్యారెక్టర్,






# 'మైసా' ఆరంభం

నేషనల్ క్రష్ రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్న 'మైసా'  అనే పవర్‌ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు. ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో ఆకట్టుకుంది. సాను భారీ బడ్జెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మైసా ఆదివారం పూజా కార్యక్రమంతో గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. దీనికి కోర్ టీం హాజరయ్యారు. సురేష్ బాబు క్లాప్ కొట్టారు. రవి కిరణ్ కోలా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేసిన హను రాఘవపూడి ముహూర్తపు షాట్‌కు గౌరవ దర్శకత్వం చేశారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. మొదటి షెడ్యూల్‌లో రష్మిక టీంలో చేరనుంది. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది.

# ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్లకు కుస్తీ.. అందుబాటులోకి కొత్త సీట్లు

## కానీ గడువు పెంచని అధికారులు

## ముగిసిన రెండో విడత వెబ్ ఆప్షన్ల గడువు



హైదరాబాద్,

విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. సీట్లు పెంచిన అధికారులు వెబ్ ఆప్షన్ల నమోదు గడువును మాత్రం పెంచలేదు. దీంతో విద్యార్థులు తిప్పలు పడాల్సి వచ్చింది. వెబ్ ఆప్షన్ల ఎంపికకు కుస్తీ పట్టాల్సి వచ్చింది. ఇప్పటికే ఒకసారి వెబ్ ఆప్షన్లు నమోదుచేసిన విద్యార్థులు శని, ఆదివారాల్లో మళ్లీ ఆప్షన్లు మార్చుకోవాల్సి వచ్చింది. తాజాగా బీటెక్ కోర్సుల్లో 9,433 సీట్లు పెరిగాయి. ఒక్క కన్వీనర్ కోటాలోనే 7,867 సీట్లు పెరిగాయి. మొదటి విడతలో 83,054 సీట్లకు 77,561 మంది సీట్లు దక్కించుకోగా 59,980 మంది విద్యార్థులు మాత్రమే రిపోర్ట్‌చేసి, అడ్మిషన్లు పొందారు. మొదటి విడతలో 5,493 సీట్లు ఖాళీగా ఉండగా, ఇక సీటు వచ్చినా రిపోర్ట్ చేయకపోవడంతో మరో 17,581 సీట్లు మిగిలాయి. రెండో విడత కౌన్సెలింగ్‌లో శనివారం వరకు 23,074 సీట్లే అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు ఈ సీట్లకే వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. కానీ శనివారం సాయంత్రం మరో 7,867 కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో సీఎస్ఈ సీట్లు ఉండగా, పేరొందిన ప్రముఖ కాలేజీల్లోనూ సీట్లు అందుబాటులోకి వచ్చా యి. ఈ కొత్త సీట్లతో విద్యార్థుల్లో ఆశలు చిగురించా యి. ఆదివారం ఒక్క రోజే ఉండటంతో మళ్లీ ఆప్షన్ల నమోదుకు కుస్తీ పట్టాల్సి వచ్చింది. ఒక్కరోజే ఉండటంతో టెన్షన్ పడ్డారు. కంగారులో ఆప్షన్లు నమోదుచేశారు. రెండో విడత వెబ్ ఆప్షన్ల నమోదు గడువు ఆదివారంతో ముగిసింది. 30న సీట్లు కేటాయిస్తారు.

# షావోమి కాంపాక్ట్ పవర్‌బ్యాంక్

ఎక్కడికైనా తీసుకెళ్లేలా ఫోన్లు పలురకాలుగా ముస్తాబవుతున్నాయి గానీ.. వాటిని ఎక్కడైనా చార్జ్‌చేసే పవర్ బ్యాంకులు మాత్రం పాత పద్ధతిలోనే ఉంటున్నాయేంటి అనుకుంటున్నారా? అయితే, మీ కోసమే షావోమి సరికొత్త పవర్‌బ్యాంక్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది! దాని పేరు '20000 ఎంఏహెచ్ 22.5 వాట్స్ కాంపాక్ట్' పవర్‌బ్యాంక్. పేరుకు తగ్గట్టుగానే ఇది ట్రెండీగా కనిపిస్తుంది. బిల్ట్ ఇన్ యూఎస్‌బీ-సి కేబుల్ దీంట్లోని ప్రత్యేకత. దీంతో టైప్-సీ డివైజ్ ఏదైనా నిమిషాల్లో చార్జ్ చేయవచ్చు. పవర్ బ్యాంకుకి ఉన్న రెండు యూఎస్‌బీ పోర్ట్‌లతో ఒకేసారి రెండిటిని చార్జ్ చేసే వీలుంది. దీన్ని ముఖ్యంగా ఎక్కువ గ్యాడ్జెట్‌లు వాడే వాళ్లనీ, ఎప్పుడూ ప్రయాణాల్లో ఉండేవారిని దృష్టిలో ఉంచుకొని రూపొందించారు. సాధారణంగా పవర్‌బ్యాంక్‌లతోపాటు అదనపు కేబుల్స్ తీసుకెళ్లాల్సి వస్తుంది. కానీ, ఈ షావోమి పవర్‌బ్యాంక్‌కు బిల్ట్-ఇన్ యూఎస్‌బీ-సి కేబుల్ ఉండటం వల్ల ఆ ఇబ్బంది ఉండదు. ఈ కేబుల్ పవర్ బ్యాంక్‌లోనే చక్కగా అమరి ఉంటుంది. ఇది డివైజ్‌లను చార్జ్ చేయడానికి, అలాగే పవర్‌బ్యాంక్‌ను రీచార్జ్ చేయడానికి కూడా ఉపయోగపడుతుంది.



# అలీబాబా మాయాజాలం

ప్రాథమిక విద్యలో రెండుసార్లు, హైస్కూల్ చదువులో రెండుసార్లు ఫెయిల్ అయ్యాడు. డిగ్రీలో ప్రవేశానికి మూడుసార్లు ప్రవేశ పరీక్ష రాసినా పాస్ కాలేక పోయాడు. 'కుర్రాడు మంచోడు. అవకాశం ఇవ్వండి!' అని కోరితే ఏమంటారు? చీదరించుకుంటారు కదూ? 'జీవితంలో ఎందుకూ పనికిరాడు. కూలిపని చేసుకొని బతకాల్సిందే!' అని ముద్ర వేస్తారు. ఇలా ముద్ర వేయడం అరుదుగా జరిగేదేమీ కాదు. చాలామంది చేసేదే.. మాయున్‌ను కూడా అందరూ ఇలానే.. 'ఎందుకూ పనికిరాడు!' అనే తిరస్కార భావంతోనే చూశారు. కానీ, ఆ ఫెయిల్యూర్ విద్యార్థి.. ప్రపంచం మెచ్చిన వ్యాపారవేత్తగా ఎదిగాడు. ఇంతకూ.. ఈ మాయున్ అంటే అంతగా తెలియక పోవచ్చు. 'జాక్ మా' అంటే.. అందరికీ గుర్తుకువస్తాడు. అమెజాన్, ఈ బే వంటి ఈ కామర్స్ కంపెనీలను తలదన్ని.. ప్రపంచంలోనే మేటి ఈ కామర్స్ కంపెనీగా నిలిచిన 'అలీబాబా'ను స్థాపించింది.. ఈ ఫెయిల్యూర్ విద్యార్థే! అతని అసలు పేరు జాక్ మా కాదు. మాయున్. జాక్ మా అనేది.. తన అమెరికా ప్రయాణానికి సహకరించి, అతని ఎదుగుదలకు దోహదం చేసిన కుటుంబం పెట్టిన ముద్దుపేరు. వారిమీద గౌరవంతో తనపేరు 'జాక్ మా' అనే చెప్పుకొంటాడు. జాక్ మా చదువులో పెద్ద చురుకుగా ఉండేవాడేమీ కాదు. కానీ, చిన్నప్పటినుంచి ఇంగ్లిష్ నేర్చుకోవాలని ఆసక్తి ఉండేది. అదే ఆయన్ని చైనాలోనే అతి సంపన్నుడిగా, ప్రపంచం గుర్తించే స్థాయికి తీసుకువచ్చింది.

## చీకటి శాశ్వతం కాదు




తిరస్కారం, అవహేళన, అవమానాలకు తలొగ్గకుండా.. తనపై తాను విశ్వాసం కోల్పోకుండా.. పరిస్థితులకు ఎదురొడ్డి నిలవడమే జాక్ మా విజయ రహస్యం. జాక్ మా చైనాలో ఒక సంప్రదాయ నిరుపేద కుటుంబంలో 1964 సెప్టెంబర్ 10న పుట్టాడు. చిన్న ఇల్లు. పౌష్టికాహారం లేక.. పీలగా, బలహీనంగా ఉండేవాడు. చదువులోనూ అంతంత మాత్రమే! ఇలాంటి పరిస్థితుల నుంచి వచ్చినవాళ్లు.. 'జీవితంలో ఎందుకు ఎదగలేదు?' అని అడిగితే.. చెప్పుకోవడానికి బలమైన కారణాలు ఎన్నో ఉంటాయి. కానీ, జాక్ మా అందరిలా సాకులు చెప్పుకోలేదు. అలా చెప్పుకొని ఉంటే.. ప్రపంచం ఈరోజు అతని గురించి మాట్లాడుకునేదే కాదు. సాకులు వెతుక్కోడానికి బదులుగా.. తనకు ఎదురైన సవాళ్లు, వైఫల్యాలనే విజయానికి మెట్లుగా మార్చుకున్నాడు. ప్రస్తుతం జాక్ మా సంపద 27. 2 బిలియన్ అమెరికా డాలర్లు. మన రూపాయల్లో .. 2.37 లక్షల కోట్లు. కానీ, ఇప్పటికీ అతను సాధారణ జీవితం గడపడానికే ఇష్టపడతాడు. సింపుల్‌గా ఉంటాడు. సంపాదించడమే కాదు.. యువతకు జీవితం గురించి ఉపన్యాసాలు ఇవ్వడానికి ఇష్టపడతాడు. నిరుపేద కుటుంబం నుంచి లక్షల కోట్ల సంపన్నుడిగా మార్చింది అతని ఆత్మవిశ్వాసమే. తిరస్కారాన్ని స్వీకరించే గుణం. 'ఈరోజు చీకటి ఉండొచ్చు. రేపు చీకటి ఉండొచ్చు. కానీ, ఆ మరుసటి రోజు వెలుగు ఉంటుందని గుర్తించాలి' అని జాక్ మా బలంగా చెబుతాడు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తే మొత్తం 30సార్లు అతణ్ని తిరస్కరించారు. ఒకసారి కేఎఫ్‌సీలో ఓ చిన్న ఉద్యోగం కోసం ప్రయత్నించాడు. 24 మంది ఇంటర్వ్యూకు వెళ్తే.. 23 మందిని ఎంపిక చేసుకున్నారు. తిరస్కరణకు గురైంది జాక్ మా ఒక్కడే. అయినా నిరాశ చెందలేదు. జీవితంలో ఒక అవకాశం తప్పిపోయిందంటే.. అంతకన్నా మంచి అవకాశం ఎదురు చూస్తుంది అని గట్టిగా నమ్మడం వల్లే.. ఎన్ని తిరస్కారాలు ఎదురైనా నిరాశను దరి చేరనివ్వలేదు.



# మీరు మారాలండి!

పిల్లలకు స్కూల్ అకాడమిక్స్ చాలా ముఖ్యమే. కానీ వాటితో పాటు ఇతర రంగాల్లోనూ ప్రవేశం ఉండటం అవసరం అంటున్నారు జోహో మల్టీనేషనల్ టెక్ కంపెనీ ఫౌండర్ శ్రీధర్ వెంబు. మ్యూజిక్, పొయెట్రీ, మార్షల్ ఆర్ట్స్ లాంటి యాక్టివిటీలు పిల్లల జీవితంలో భాగం చేయాలని చెబుతున్నారు. తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన ఎక్స్ పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది.




ఇందులో మార్కులు, ర్యాంకులు అంటూ పిల్లలపై ఒత్తిడి పెంచొద్దని సలహా ఇచ్చారు. 'ఫైన్ ఆర్ట్స్, కల్చర్, కుకింగ్ వంటి వాటిలో బేసిక్ ఫౌండేషన్ ఉంటే పిల్లల్లో ఆత్మవిశ్వాసం ఉంటుంది. మనసు ఉల్లాసంగా మారుతుంది. అయితే పిల్లలు వీటిలో ఎక్స్‌పర్ట్ కావడం, మెడల్స్ సాధించడం కొలమానం కాదు. ఆయా రంగాల్లో వారికి ప్రవేశం ఉంటే చాలు. ఈ ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ పిల్లల్లో క్రమశిక్షణ పెంచుతాయి. చెస్, శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యం, శిల్పకళ లాంటివి నేర్పించడం వల్ల పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుంది. ఆ దిశగా బిడ్డలను తల్లిదండ్రులు ప్రోత్సహించాల'ని శ్రీధర్ వెంబు పోస్టు చేశారు. ఆయన పోస్టుకు నెటిజన్లు కూడా సపోర్ట్ చేస్తూ కామెంట్లు పెడుతున్నారు. అలాగే తల్లిదండ్రులు తమ కోరికలు, లక్ష్యాలను పిల్లలపై రుద్దకూడదనీ, పిల్లల ఆకాంక్షలకు, అభిరుచులకు విలువ ఇవ్వాలని సూచిస్తున్నారు.

# కాలం.. ఇంద్రజాలం!

ఫొటోలతోపాటు వీడియోలూ.. జ్ఞాపకాలను పదిలపరుస్తాయి. కరిగిపోయిన కాలాన్ని కళ్లముందు 'ప్లే' చేస్తాయి. అయితే, సాధారణ వీడియోలు కాలానికి అనుగుణంగా కదులుతుంటాయి. కానీ, టైమ్ లాప్స్, స్లో మోషన్ వీడియోలు భిన్నంగా ఉంటాయి. వేగంగా కదులుతూ.. మెల్లిగా సాగిపోతూ సరికొత్త అనుభూతిని పంచుతాయి. ఖరీదైన కెమెరాలు లేకుండానే.. చేతిలోని స్మార్ట్‌ఫోన్‌తో ఇలాంటి విభిన్నమైన వీడియోలను అద్భుతంగా రికార్డ్ చేయవచ్చు!

## టైమ్ లాప్స్ వీడియోగ్రఫీ..

టైమ్‌లాప్స్ అనేది గడిచే సమయాన్ని వేగంగా చూపించడం. నిమిషాలు, గంటల్లో జరిగే కదలికలను.. కొన్ని సెకన్లలోనే చూపిస్తుంది. ఈ రకమైన వీడియోలో ప్రతి కొన్ని సెకన్లకు ఒక ఫ్రేమ్ రికార్డ్ అవుతుంది. తర్వాత ఆ ఫ్రేమ్‌లు అన్నీ కలిపి.. వేగంగా ప్లేచేస్తుంది. అలా.. టైమ్ లాప్స్ వీడియో వస్తుంది.

### ఏమేం తీయవచ్చు?

ఆకాశంలో కదిలే మేఘాలు, సూర్యోదయం/ సూర్యాస్తమయం వేళల్లో తీసే టైమ్ లాప్స్ వీడియోలు అద్భుతంగా వస్తాయి. ఇక రోడ్డుపై వెళ్తున్న వాహనాలు, బిజీ ఏరియాలో జనసంద్రం కదలికలనూ టైమ్ లాప్స్ మోడ్‌లో తీయొచ్చు. మొక్కల ఎదుగుదల క్రమాన్నీ ఈ రకమైన వీడియోలతో కళ్లకు కట్టినట్టు చూపించొచ్చు.

### ఎలా తీయాలి?

టైమ్ లాప్స్ వీడియో తీయడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి, మీ స్మార్ట్‌ఫోన్‌ను ట్రైపాడ్‌పై అమర్చుకోవాలి. ఎక్కువ కదలికలు ఉండే సన్నివేశాలను సబ్జెక్ట్‌గా ఎంచుకోవాలి. కెమెరాను ఆన్ చేసి, అందులో టైమ్ లాప్స్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ ఫోన్, స్టోరేజీ సామర్థ్యాన్ని బట్టి 5 నిమిషాల నుంచి 1 గంట వరకూ టైమ్ లాప్స్ వీడియోను రికార్డ్ చేసుకోవచ్చు.

## స్లో మోషన్ వీడియోగ్రఫీ..


సాధారణ వేగంతో జరిగే సంఘటనలను అతి నెమ్మదిగా చూపించడమే.. స్లో మోషన్ వీడియోగ్రఫీ. ఎంచుకున్న సబ్జెక్ట్ ప్రతి కదలికనూ స్పష్టంగా చూపించడంలో.. ఈ రకమైన వీడియోగ్రఫీ అద్భుతంగా ఉపయోగపడుతుంది.

### ఏమేం తీయవచ్చు?

పైనుంచి నీటి చుక్కలు పడటం, ఇంట్లో చిన్నపిల్లల కేరింతలు, అలలపై సర్ఫింగ్, వేగంగా దూసుకెళ్లే వాహనాలను నెమ్మదిగా చూపించొచ్చు. ఇక మీరు వైల్డ్ లైఫ్‌ను ఇష్టపడితే.. ఎగిరే పక్షులు, జూలు విదిల్చే సింహాలు, పరుగులు పెట్టే జింకలు ఇలా ప్రకృతిలోని ప్రతి జీవినీ స్లో మోషన్ వీడియోలో అద్భుతంగా రికార్డ్ చేయవచ్చు.

### ఎలా తీయాలి?

స్లో మోషన్ వీడియో తీయాలన్నా.. మీ స్మార్ట్‌ఫోన్‌ను ట్రైపాడ్‌పైనే అమర్చుకోవాలి. కెమెరా యాప్‌లో స్లో మోషన్ మోడ్‌ను ఎంచుకోవాలి. వేగంగా కదులుతున్న సబ్జెక్ట్‌పై ఫోకస్‌పెట్టి.. వీడియో రికార్డ్ చేయాలి. స్లో మోషన్ వీడియో కోసం లైటింగ్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఐఫోన్, సామ్‌సంగ్, రెడ్‌మీ లాంటి ఫోన్‌లలో టైమ్ లాప్స్, స్లో మోషన్ ఆప్షన్లు ఇన్‌బిల్ట్‌గానే ఉంటాయి. ఒకవేళ మీ ఫోన్‌లో అలాంటి ఆప్షన్స్ లేకుంటే.. కొన్ని థర్డ్ పార్టీ యాప్స్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే సరిపోతుంది. ఓపెన్ కెమెరా, లాప్స్ ఇట్, మైక్రోసాఫ్ట్ హైపర్‌లాప్స్, స్లోమోషన్ వీడియో ఎఫ్ఎక్స్ లాంటి యాప్స్ ఉపయోగకరంగా ఉంటాయి.



# వంతారా ఎంతో వింతేరా! ..

## వింతైన ఆ జంతు ప్రపంచం చూసొద్దాం రండి!


చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు.అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్






అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.

అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా%&#%౯ మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ఔ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా%ఔ% నేను దాన్ని బాగా చూసుకుంటాను%ఔ%' అని చెప్పాడా పిల్లవాడు.అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది'%ఔ% అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ%ఔ% స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్%ఔ% అడవి చుక్క అని అర్థం!వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలుభారత్ సహా ప్రపంచంలోని విభిన్నప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి.అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్%ఔ%లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది.క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి.ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి.కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (%×ఖజచీ%), వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా.వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!







# పోడుపై హక్కు కల్పించి కేసు ఎత్తివేయాలి

గ్రీవెన్స్‌లో ప్రజాసంఘాల వినతి పత్రం ఇచ్చిన నాయకులు-

కే నరేందర్, కొండబోయిన నాగేశ్వరరావు. వజ్జా రామారావు.




**అక్షరకలం ఖమ్మం ప్రతినిధి:**

కారేపల్లి మండలం మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడుదారులకు హక్కులు కల్పించటంతో పాటు వారిపై ఫారెస్టు అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని గ్రీవెన్స్‌లో అధికారులను కోరారు. సోమవారం సింగరేణి మండల కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌దే వ్యవసాయకార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడుదారులు వినతిపత్రం అందజేశారు. ప్లాంటేషన్ వేయటానికి తమ పోడును ప్రత్యామ్నాయం చూపుతామని తీసుకున్నారని మూడేండ్లు వేచిచూచిన ప్రత్యామ్నాయంగా పోడు ఇవ్వలేదని వినతిలో తెలిపారు. తమ పోడు తామే సాగు చేసుకుంటుండగా సాగుదారులు, ప్రజాసంఘాల నాయకులపై ఫారెస్టు అధికారులు పిర్యాదు చేయగా దానిపై ఎలాంటి విచారణ చేయకుండా కేసు నమోదు చేసినట్లు వినతిలో తెలిపారు. పోడుదారులు పెట్టిన కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పోడు సాగే జీవనాధారంగా జీవిస్తున్న పోడుదారులకు న్యాయం చేయాలనికోరారు. డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన వారిలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, తలారి దేవప్రకాశ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, పోడుదారులు కరపటి అరుణ, సీహెచ్.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీఎన్ఎస్ఎస్ యాక్ట్ లో ముందస్తు నోటీసులు లేకుండానే అరెస్ట్ చేయాలి


ఇందుకోసం సెక్షన్ 35(3)ని సవరించాలి

గృహహింస, వరకట్న వేధింపులు, సైబర్ కేసుల్లో నేరస్తులపై తక్షణ చర్యలు ఉండాలి

లోక్ సభ లో 377 నిబంధన కింద ప్రస్తావించిన ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి

న్యాయం ఆలస్యమైతే.. న్యాయం నిరాకరించబడటమే అని వ్యాఖ్య

**అక్షరకలం ఖమ్మం ప్రతినిధి:**



భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్ ) -2023 యాక్ట్ లో నిందితులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే.. వెంటనే అరెస్టులు చేపట్టేలా.. సెక్షన్ 35(3)ని సవరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సోమవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతానికి..సెక్షన్ 498%ూ% వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్ కేసులతో సహా 7 సంవత్సరాల వరకు శిక్షార్హమైన అన్ని కాగ్నిజబుల్ నేరాలలో పోలీసులు ముందస్తు అరెస్టు నోటీసు జారీ చేయాలని బీఎన్ఎస్ఎస్ యాక్ట్ నిర్దేశిస్తుందని తెలిపారు.

**బాధిత మహిళలు, పిల్లలకు అన్యాయం జరగనీయొద్దు..**

ఈ నిబంధన దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఉద్దేశించినప్పటికీ, నిజమైన బాధితులకు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు అన్యాయం జరుగుతోందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు. నోటీసులతో సమయం ఇవ్వడం వల్ల నిందితులు..బాధితులను బెదిరించడానికి, సాక్ష్యాలను నాశనం చేయడానికి మరియు అరెస్టు నుండి తప్పించుకోవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సెక్షన్ 173(3) కింద 14 రోజుల ప్రాథమిక విచారణ తర్వాత కూడా, తక్షణ చర్య తీసుకోబడదని..గృహ హింస, వరకట్న వేధింపులు మరియు సైబర్ నేరాల బాధితులపై సకాలంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో బిహార్ కు చెందిన అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు సత్వర అరెస్టులపై హెచ్చరించిందని కానీ.. అన్ని సంఘటనల్లో నేరస్తులకు సమయం ఇవ్వడం సరికాదని చెప్పారు.

సెక్షన్ 35(3) ను ఈ కింది విధంగా సవరించాలని.. ఎంపీ రఘురాం రెడ్డి కోరారు..

1. మహిళలు, పిల్లలు మరియు ప్రజా భద్రతకు సంబంధించిన కేసులను మినహాయించండి.
2. నిందితులను వెంటనే మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి పోలీసులను అనుమతించండి.
3. అటువంటి సందర్భాలలో ఫిర్యాదు వచ్చిన వెంటనే నోటీసును అందించడానికి, అరెస్టులకు అనుమతి ఇవ్వండి. న్యాయం ఆలస్యమయితే న్యాయం నిరాకరించబడడమే. బాధితులను రక్షించడానికి మరియు చట్ట నియమాలను నిలబెట్టడానికి ఈ సవరణ చాలా ముఖ్యమైనది.

# జన సురక్ష పథకాలతో సామాన్యులకు భద్రత

ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ ఎ.ఒ.బషీర్

**విజయవాడ,**

జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతోందని.. ఈ పథకాలపై అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ ఎ.ఒ.బషీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ (డీఎఫ్ఎస్) మార్గదర్శకాలకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు- జన సురక్ష ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం గూడవల్లిలో జిల్లా లీడ్ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ హెడ్ ఎంవీ తిలక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆర్‌సేతిలో మెగా జన సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ సీవీఎన్ భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా అర్హులందరూ పథకాల్లో నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదు వేల వరకు కనీస పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడు మరణించినప్పుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుందన్నారు. పీఎం సురక్ష బీమా యోజన పథకంలో చేరినట్లయితే మరణం లేదా శాశ్వత వైకల్యం సంభవించిన సందర్భంలో రూ. రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, ఉచిత రూపే డెబిట్ కార్డు ప్రయోజనాలు తదితరాలపైనా అవగాహన కల్పించారు. బ్యాంకు మిత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందే అవకాశం ఉందని తెలిపారు.

# మీ కష్టార్జితం ఎక్కడికి పోదు...

మీ శ్రమకు తగిన ఫలితం ఉంటుంది

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎసిటీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమిస్తాం

గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, ఉత్తమ ఫలితాలకు ప్రమిదలు మీరు

నేడు వెలవెల బోతున్న గురుకుల విద్యాలయాలు

సగానికి సగం పడిపోయిన విద్యార్థుల సంఖ్య

కమీషన్ల కోసమే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ

పేద విద్యార్థుల భవిష్యత్ తో



ఆటలాడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**అక్షరకలం ఖమ్మం ప్రతినిధి:**

గురుకుల విద్యాలయాల్లో ఏసీటీ (అసిస్టెంట్ కేర్ టేకర్) గా నియమించబడి, తక్కువ వేతనంతో ఎక్కువ కష్టపడి పేద విద్యార్థుల ఆరోగ్యం, ఉత్తమ ఫలితాలకు కారకులైన మీ మీ కష్టార్జితం ఎక్కడికి పోదు రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ గురుకుల సెక్రటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా గురుకుల విద్యాలయాల్లో ఏసిటీలుగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న 280 మందిని ఎటువంటి నోటీసు లేకుండా నిర్దాక్షిణ్యంగా తొలగించి మా కుటుంబాలను రోడ్డు మీద పడేశారని, నాడు పూర్వ విద్యార్థులుగా, విద్యావంతులుగా మమ్ములను గుర్తించి ఉపాధి చూపి, పేద విద్యార్థుల ఉన్నతికి పాటుపడే విధంగా అవకాశం కల్పించిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను సోమవారం హైదరాబాద్ లో ఏసిటీ ల రాష్ట్ర కమిటీ బృందం కలిసి తమ గోడును వెల్లబోసుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తానని, కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను విస్మరించారని, ఉత్తమ ఫలితాలతో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గురుకుల విద్యాలయాలను బ్రష్టు పట్టించేందుకు విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, కొంతమంది ఔట్సోర్సింగ్ సిబ్బంది, అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 ఏండ్లుగా పనిచేస్తున్న 280 మంది ఎసిటీలను నిర్దాక్షిణ్యంగా తొలగించి వారి కుటుంబాలను రోడ్డున పడేశారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యాలయాలను మెరుగుపరచకుండా, పేద విద్యార్థులు చదువుకునేందుకు నిధులు కేటాయించకుండా కమిషన్ల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ పేర్లను వాడుకోవడం దుర్మార్గమన్నారు. పేద విద్యార్థుల చదువుకు, విద్యాలయాల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కి జీతాలు ఇవ్వలేమంటూ తొలగిస్తున్నారని, అభివృద్ధి పేరుతో రోడ్లు, శంకుస్థాపనలకు వందల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారినే మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఏసిటీ ల కష్టార్జితానికి తగ్గట్టుగా రాబోయే బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు 100శాతం సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఏసిటీల కష్టాన్ని కనీసం గుర్తించగలిగితే వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎసిటీలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 'అసిస్టెంట్ కేర్ టేకర్' రాష్ట్ర అధ్యక్షులు పరణాందుల జయేందర్, ఉపాధ్యక్షులు బి కర్ణాకర్, కోశాధికారి బోటుక రాజు, నాయకులు రజిని, గిరిజ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాల పరిశుభ్రత బాధ్యత ఉపాధ్యాయులదే..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మంచి చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుంది...

పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలి

విద్యార్థుల విద్య అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

సింగరేణి మండలం కారేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

చేసిన జిల్లా కలెక్టర్

**అక్షరకలం ఖమ్మం ప్రతినిధి:**

చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు బాధ్యతతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం సింగరేణి మండలం కారేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, గ్రౌండ్, స్టోర్ రూమ్స్, సైన్స్ ల్యాబ్ పరిశీలించి, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోదన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి, 8వ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయులు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. ముందుగా పాఠశాల తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని అందించారా, విద్య బోధన ఎలా ఉంది, రోజు మంచి మధ్యాహ్న భోజనం పెడుతున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్గీషు పాఠం చదివించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందించామని తెలిపారు. విద్యార్థులు తప్పకుండా రోజు యూనిఫామ్ ధరించాలని అన్నారు. పాఠశాలలో చెత్తచెదారం లేకుండా, మన ఇంటిలాగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని అన్నారు. స్కూల్ లో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా చూడాలని, విద్యార్థుల విద్య పట్ల నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్, పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజనం వంటను, డైనింగ్ రూంను పరిశీలించారు. విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీసారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి మండల తహసీల్దారు రమేశ్, యంపిడివో రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంప్రసాద్, టీచర్లు తదితరులు ఉన్నారు.







# హైదరాబాద్ కలెక్టర్ హరిచందన హైటెక్ పాలన, ఎలాగంటే...

## హైదరాబాద్ జిల్లాలో డిజిటల్ గవర్నెన్స్ పౌరుల చెంతకు పాలన




అక్షర కలం/హైదరాబాద్

హైదరాబాద్ కలెక్టర్ హరిచందన హైటెక్ పాలన, హైదరాబాద్ ప్రజల చెంతకు కలెక్టర్ దాసరి హరిచందన పాలన హైదరాబాద్ జిల్లాలోని సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులతోపాటు పౌరులకు శుభవార్త. జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతీ సోమవారం హైదరాబాద్ కలెక్టరు దాసరి హరిచందన తన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇక సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు నేరుగా హాజరుకానవసరం లేదు. వారు కేవలం వాట్సాప్ ద్వారా కలెక్టరుకు వారి పిటిషన్లను సమర్పించుకోవచ్చు. ఈ కొత్త డిజిటల్ పాలన హైదరాబాద్ జిల్లాలో అమలులోకి తీసుకువస్తూ జిల్లా కలెక్టరు దాసరి హరిచందన ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు ఉపశమనంతో పాటు రవాణా ఖర్చులను నివారించుకోవచ్చు.

### పౌరుల చెంతకు పాలన

హైదరాబాద్ పౌరుల చెంతకు పాలన అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ జిల్లాలో డిజిటల్ గవర్నెన్స్ ను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఇక మీ ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా దాఖలు చేయవచ్చని కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.

# డి-37 కాల్వకు నీటి విడుదల





నల్గొండ: అక్షర కలం/ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య అన్నారు.సోమవారం నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో %ూాదీజ% కాలువ



నుంచి డి-37 కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇప్పటికే నాట్లు వేశారని వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని డి37 కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్గొండ నియోజకవర్గం అభివృద్ధిలో అన్ని రంగాలలో ముందుకు పోతు ందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ జూలకంటి వెంక రెడ్డి, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పనస శంకర్, వజ్జ సత్య నారాయణ సత్యనారాయణ ,వడ్డాల జానయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ బోనాలు ప్రపంచంలోనే అత్యంత చారిత్రాత్మకం

## రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్.





హైదరాబాద్: ( అక్షర కలం)

తెలంగాణ బోనాలు ప్రపంచం లోనే చారిత్రాత్మక వేడుక అని రాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఎల్బీ స్టేడియమ్ లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ కోచ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు మందడి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్బీ స్టేడియం లో బోనాలు వేడుకలు నిర్వహించిన తెలంగాణ స్పోర్ట్స్ కోచ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దొంతి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజ శేఖర్ రెడ్డిని అభినందించారు. అదే విధంగా రాష్ట్ర స్పోర్ట్స్ కోచ్స్ సమస్యలను ముఖ్యమంత్రి తో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లిఎల్బీ స్టేడియం లోని అమ్మ వారికి బోనం సమర్పించిన శాట్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ సోని బాలాదేవిలిస్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ సోనీ బాలాదేవి స్వయంగా బోనం ఎత్తుకొని ఎల్బీ స్టేడియం లోని అమ్మ వారికి బోనం సమర్పించి అమ్మవారి దీవెనలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ కోచ్స్ లు సైతం జరిగిన బోనాల వేడుకలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎం.డి. సోనీ బాలాదేవి మాట్లాడుతూ, తెలంగాణ సాంప్రదాయ బోనాల లో అమ్మవారి బోనం ఎత్తుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇంకా ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోషియేషన్ ప్రతినిధులు బాబురావు సాగర్ మహేశ్ కుమార్, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రవీణ్ జగన్నాథం,



తెలంగాణ జన సమితి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ, టి ఎనర్జీ అధ్యక్షుడు క్రృష్ణా యాదవ్, కాంగ్రెస్ నాయకులు మమత సంతోష్ గుప్తా, కోచ్స్ సంఘం ప్రతినిధులు సత్యవాణి, బోనాల నిర్వాహకులు దొంతి వినోద్ కుమార్ గౌడ్, గోకుల్, రాజశేఖర రెడ్డి పోచప్పా తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక హబ్ గా ఉమ్మడి ఖమ్మం జిల్లా

## టెంపుల్ టూరిజానికి సర్కార్ కసరత్తు

## టెంపుల్ టూరిజంకు కేరాఫ్ గా భద్రాద్రి

## పటిష్ట ప్రణాళికలతో అభివృద్ధికి చర్యలు

## 500 ఎకరాల విస్తీర్ణంలో ఏకో టూరిజం

## సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల, జూపల్లి



అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచించాలని, రాష్ట్రానికి పర్యాటకంలో తలమానికంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను




ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొబిషన్, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి.వల్లూరి క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో వివిధ చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్‌ను బలోపేతం చేయాలని,ఏకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రులు ఆదేశించారు. నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధస్థూపం, పర్ణశాల, భద్రాచలం టెంపుల్ ప్రాంతాలలో విస్తృత అభివృద్ధికి ప్రణాళికలు రచించాలన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా అన్ని హంగులతో భక్తి భావం ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, తల్లాడ మండలంలో కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కును నూతన హంగులతో పచ్చదనం, ఆధునిక వసతులు కల్పించాలని సూచించారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే నగరానికి మణిహారంగా నిలవాలన్నారు. ఖమ్మంలో కొత్తగా ఒక హరిత హోటల్‌లను త్వరితగతిన నిర్మించేందుకు ప్రతిపాదనలను మరియు నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్‌కు అనువైన వాతావరణం, ప్రదేశాలు, చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాలయంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. తెలంగాణ పర్యాటక రంగానికి భద్రాద్రి రామలయం తలమానికంగా నిలిచేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి టూరిజం డిపార్టుమెంట్, కార్పొరేషన్‌లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఆదేశించారు. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో టూరిజం అభివృద్ధి కోసం తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటించేలోగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్ అటవీ ప్రాంతంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు,జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎండీ, టూరిజంను మంత్రులు ఆదేశించారు.






# భారత రత్న ఇవ్వాలి.. - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





అక్షర కలం /ప్రతినిధి

మాజీ కేంద్ర మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి గారి 6వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్, నెక్లెస్ రోడ్ లో స్ఫూర్తి స్థల్ వద్ద ఘన నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు. జైపాల్ రెడ్డి గారి పోరాటం %ర% వ్యక్తిత్వం పై ప్రచురించిన పుస్తకాన్ని కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు గారితో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఆవిష్కరించారు..ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా నేను ప్రజాప్రతినిధిగా కొనసాగడంలో జైపాల్ రెడ్డి గారి ప్రేరణ ఎంతో ఉంది.తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జైపాల్ రెడ్డి గారి సేవలు మరవలేనివి.రాజకీయంలో ఉన్నత విలువలు పాటించిన జైపాల్ రెడ్డి గారి జీవితం నేటి తరం నేతలకు ఆదర్శం. వారికి భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నాను అని మంత్రి గారు అన్నారు.

# నేటి తరానికి ఆదర్శనీయులు...



అక్షర కలం /హైదరాబాద్


స్వర్గీయ నేత , మాజీ కేంద్ర మంత్రి శ్రీ ఎస్ .జైపాల్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ పీ. వి నరసింహా రావు మార్గ్ లోని, జైపాల్ రెడ్డి గారి ఘాట్ వద్ద తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గార్లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ " జైపాల్ రెడ్డి గారు నేటి తరానికి ఆదర్శనియులని , ఆయన వివిధ హోదాల్లో పని చేసి ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. రాజకీయాల్లో విలువలు, నిబద్ధత , సేవతత్వం కలిగిన నేత జైపాల్ రెడ్డి గారని వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం పోరాడరని , అప్పటి నేతలకు ఆయనే మార్గానిర్దేశకులుగా నిలబడ్డారని చెప్పారు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలం అనే పదానికి నిదర్శనం స్వర్గీయ నేత జైపాల్ రెడ్డి గారని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# అన్నా రండి...!
# హార్టీ వెల్కమ్....!!

## – తన క్యాంపు కార్యాలయానికి తొలిసారి విచ్చేసిన వాకిటికి ఘనస్వాగతం పలికిన పొంగులేటి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : అన్నా రండి...! హార్టీ వెల్కమ్...!! అంటూ తొలిసారి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ పశుసంవర్ధక శాఖ మంత్రి, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇన్



చార్జి మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘనస్వాగతం పలికారు. కొత్తగూడెం నియోజకవర్గ పర్యటనను ముగించుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వెళ్తున్న వాకిటి శ్రీహరిని తన క్యాంపు కార్యాలయానికి రావాలని మంత్రి పొంగులేటి ఆహ్వానించారు. తన ఆహ్వానం మేరకు విచ్చేసిన వాకిటికి శాలువా కప్పి మెమోంటోతో ఘనంగా పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా విశేషాలు మంత్రి పొంగులేటి శ్రీహరికి వివరించారు. పొంగులేటి ఆతిథ్యాన్ని స్వీకరించిన శ్రీహరి శీనన్న ఆతిథ్యం బేష్ అని కితాబిచ్చారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి ..

## అదనపు కలెక్టర్ లు శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు

అక్షర కలం/ ఖమ్మం:



ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు సమర్పించిన అర్జీలను అదనపు కలెక్టర్ లు స్వీకరించారు.బోనకల్ మండల కేంద్రానికి చెందిన జే. శైలు ఇందిరమ్మ ఇళ్లు తమకు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం తమ గ్రామంలో 10 వేల జనాభా నివసిస్తున్నారని, గ్రామంలో ఉన్న గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, యువతకు పోటీ పరీక్షలకు కావాల్సిన మెటీరియల్ సమకూర్చాలని, 15 లక్షల రూపాయలు మంజూరు చేసి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని నిర్మించి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా లైబ్రేరియన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామ మాజీ సర్పంచ్ బి. బిక్షం ఖమ్మం వయా ముదిగొండ వల్లబి, జగ్గయ్యపేట వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్టీసీ ఖమ్మం ఆర్.ఎం. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఎర్రుపాలెం మండలానికి చెందిన జి. అరుణ తనకు ఆరోగ్యం బాగా లేదని, తాము పూరి గుడిసెలో ఉంటున్నామని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ, ఎర్రుపాలెంకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. కే. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం జిల్లాలో ఎరువులు, యూరియా కొరత లేదు..

## రైతులకు సరిపడే నిల్వలు ఉన్నాయి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలి

## ఎరువుల సంబంధ ఫిర్యాదులపై టోల్ ఫ్రీ నెం.1077 లకు కాల్ చేయాలి

## యూరియా అక్రమ రవాణా జరగకుండా అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు చేపట్టాం.

## సింగరేణి మండలం కారేపల్లి సహకార పరపతి సంఘం ఎరువుల విక్రయ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

అక్షర కలం/ ఖమ్మం:

జిల్లాలో కావాల్సినంత ఎరువులు అందుబాటులో ఉన్నట్లు, ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే చట్టప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.సింగరేణి మండలం, కారేపల్లి లోని విశాల సహకార పరపతి సంఘం ఫెర్టిలైజర్స్ సేల్ పాయింట్ కేంద్రంను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల విక్రయాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు యూరియా ఇస్తున్నారో పరిశీలించి వారి భూమి వివరములను లెక్క చూశారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం, అధికారులు రైతుల పక్షంగా పనిచేస్తాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం పంట వేసిన రైతులకి పంట కు అవసరమైన యూరియా మాత్రమే సరఫరా చేయవలెనని అధికారులను ఆదేశించారు. ఎవరికైనా ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడా ఎరువులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, యూరియాకు ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని తెలిపారు. ఆగస్టులో కూడా మనకి యూరియా సరఫరా ఉంటుందని, కాబట్టి రైతులు కావాలసిన దానికంటే ఎక్కువగా యూరియాని ప్రస్తుతం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాకి కావల్సిన యూరియాను డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికార యంత్రాంగం, ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయిలో మాట్లాడి సరఫరా చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఎరువుల లభ్యత ప్రతిరోజు ట్రాక్ చేస్తున్నామని, ప్రస్తుతం 3 వేల మెట్రిక్ టన్నుల పైగా యూరియా అందుబాటులో ఉందని, మరో 2500 మెట్రిక్ టన్నుల యూరియా రెండు రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, ఆగస్టు వరకు అవసరాలకు యూరియా సరిపోతుందని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు నెల అవసరాల కోసం ఖమ్మం జిల్లాకు అదనపు యూరియా అలాట్మెంట్ చేయాలని ప్రభుత్వం ను కోరామని తెలిపారు. ప్రతి సేల్ ఆన్ లైన్ ద్వారా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు, ఎరువులు ప్రక్కదోవ కాకుండా గట్టిగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని వివరించారు.ఎక్కడైనా ఎరువుల కృత్రిమ కొరత ఉన్నట్లు గమనిస్తే, అధిక ధరలకు అమ్మకం జరిపితే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. కలెక్టరేట్ లో రైతుల సౌకర్యార్థం ఎరువుల ఫిర్యాదు టోల్ ఫ్రీ నెం. 1077 కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా సింగరేణి తహసీల్దారు రమేష్, యంపిడివో రాజేందర్, వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.





# స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ లో కోచ్ లను క్రమబద్ధీకరించాలి, శ్రమ దోపిడిని అరికట్టాలి

## కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రవీణ్ జగన్నాథం.

హైదరాబాద్: (అక్షర కలం)

తెలంగాణ ఉద్యమంలో కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో నిర్బంధాలు, ఇబ్బందులు ఎదుర్కొని క్రియా శీల పాత్ర పోషించారన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన బోనాల ఉత్సవాల లో ప్రవీణ్ జగన్నాథం పాల్గొని మాట్లాడుతూ, త్యాగాలతో సాధించిన తెలంగాణ రాష్ట్రం ఉద్యోగులకు శాపంగా మారిందని. ఈ వ్యవస్థ దుర్మార్గమైనదని, మానవ వనరులను సరైన అవకాశాలు ఇచి ఉపయోగించుకోకుండా, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వ్యవస్థ పేరు మీద నిర్వీర్యం చేసే కుట్ర అని ఇది దేశానికి ఎంతో నష్టం అని , స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ కోచల ను రెగ్యులర్ చేయడం వల్ల వారు ఎంతో మంది క్రీడా కారులను తయారు చేసి రాష్ట్రానికి దేశానికి ఎన్నో అంతర్జాతీయ పథకాలు సాధిస్తారని, సుదీర్క కాలంగా వెట్టి చాకిరి చేస్తున్న స్పోర్ట్స్ కోచ్ లను క్రమబద్ధీకరించాలని, వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్నాథం ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రవీణ్ జగన్నాథంతో పాటు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యకుడు చంద్రగిరి సత్యనారాయణ, టీ. ఎనర్జీ అధ్యక్షుడు క్రిష్ణా యాదవ్,రాష్ట్ర కోచేస్ అధ్యక్షుడు దొంతి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి పోచప్పా తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955